AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.31/2021/SP/TS** **Date: 05-05-2021**

# ★శ్రీ సత్యసాయి ప్రేమధార★

## ( కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో అవసరం ఉన్న సంస్థ సభ్యులకు, భక్తులకు సంస్థ ద్వారా మనోధైర్యం, వీలైనంత సహాయ సహకారములు అందించు ప్రేమ పూర్వక సేవ )

ఆత్మీయ సాయి సోదర సోదరీ మణులకు,

ప్రేమపూర్వక సాయిరాం!

రాష్ట్ర అధ్యక్షుల వారి సర్క్యులర్ 30 ( తేదీ 01-05-2021) ఆధారంగా, చక్కటి ఆలోచన చేసి శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, హైదరాబాద్ జిల్లా వారు ఇప్పుడున్న విపత్కర పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని "శ్రీ సత్యసాయి ప్రేమధార" అను సేవ చేయాలనే సత్ సంకల్పంతో ముందుకు రావడం ఆనంద దాయకం.

2 వ దశ కోవిడ్ విజృంభిస్తున్న ఈ తరుణంలో ఏర్పడిన అత్యవసర, అతి విపత్కర పరిస్థితుల్లో వైరస్ వల్ల ఎంత ఇబ్బంది పడుతున్నారో, భయం, ఆందోళన వలన అంతకన్న ఎక్కువ ఇబ్బంది పడుతున్నారన్న మాట వాస్తవం. ఈ వైరస్ వలన, భయం వలన ఇబ్బంది పడిన వారిలో అన్ని వయసుల వారు, అన్ని ప్రాంతముల వారితో బాటు మన సంస్థలోని సభ్యులు, భక్తులు, వారి కుటుంబ సభ్యులు ఉండడం కూడా గమనించాం, ఎంతో ఆవేదన చెందుతున్నాం.

ఈ సమయంలో అవసరమున్న అందరు భక్తుల బాగోగులు కనుక్కోవడం, ధైర్యాన్ని అందించడం, వీలైనంత సహాయ సహకారాలు అందించడం శ్రీ సత్యసాయి ప్రేమధార సేవ ముఖ్య ఉద్దేశ్యం.

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో సంబంధిత జిల్లా అధ్యక్షుల ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించ దలచిన

***శ్రీ సత్యసాయి ప్రేమధార సేవా కార్యక్రమంలో ముఖ్య అంశాలు:***

1. జిల్లాలోని ప్రతి సమితి, భజన మండలిలోని సభ్యులు, భక్తుల పేర్లు, మొబైల్ నంబర్ లతో లిస్ట్ వెంటనే సిద్ధం చేసుకోవడం. (ఇప్పటికే చాలా చోట్ల ఉండి ఉంటుంది)
2. ఎంపిక చేసిన ఆక్టివ్ సేవాదళ్ సభ్యులు అన్ని సమితి, భజన మండలిలలోని సభ్యుల బాగోగులు వారానికి కనీసం రెండు సార్లు ఫోన్ చేసి కనుక్కోవడం. ఇందుకు సంబంధించి జిల్లా అధ్యక్షులు, జిల్లా సమన్వయ కర్తలు, సమితి కన్వీనర్లు కలిసి తక్షణమే ఒక్కొక్క సమితి నుండి ఐదుగురు లేదా ఆరుగురు ఆక్టివ్ సభ్యులతో టీమ్ ఏర్పాటు చేయుట ( సంబంధిత సమితి, అనుబంధ భజన మండలి సభ్యుల సంఖ్యను బట్టి ఈ సంఖ్య నిర్ణయించ వచ్చు). ఉదాహరణకు ఒక సమితి లో 150 మంది ఉంటే ఎంపిక చేసిన ఆరుగురు సేవాదళ్ సభ్యులు మొదటి రోజు 8 నుండి 9 మందికి ఫోన్ చేసి మొత్తం 50 మందిని, రెండవ రోజు మరొక 8 నుండి 9 మందికి ఫోన్ చేసి మరొక 50 మందిని, మూడు రోజుల్లో మొత్తం 150 మందిని కవర్ చేస్తారు. వారంలో ఒక్కొక్కరికి రెండు సార్లు ఫోన్ చేసే అవకాశం ఉంటుంది.
3. జిల్లాలో ఆన్లైన్ లో సలహాలు, సూచనలు ఇవ్వగల స్వామి భక్తులైన డాక్టర్ల, ఇతరులలో సేవా దృక్పథం గల డాక్టర్ల లిస్ట్ తయారు చేసి అవసరమైన సభ్యులు ఆన్లైన్ లో సూచనలు పొందేలా జిల్లా కార్యవర్గం తక్షణమే కార్యోన్ముఖులు అవుతారు. అవసరమైనచో రాష్ట్రంలో ఎక్కడి నుండైనా రాష్ట్ర గ్రూప్ లోని డాక్టర్ల సలహా తీసుకోవచ్చు.
4. ఎవరికైతే మందులు (medicines) కానీ, ఇతర ఆరోగ్య సలహాలు కానీ అవసరమైతే వారిని, డాక్టరుతో అనుసంధానం చేయడం ఆక్టివ్ సేవాదళ్ కర్తవ్యం. వేర్వేరు కారణాల వలన పెద్దవారు మాత్రమే ఇంటిలో ఉంటే, వారికి మెడిసిన్ అవసరమైతే సేవాదళ్ సభ్యులు వెళ్లి ఇవ్వవచ్చు లేదా డోర్ డెలివరీ సౌకర్యం ద్వారా సంబందిత మెడికల్ షాప్ ద్వారా పంపవచ్చు.
5. హోమ్ ఐసోలేషన్ లో ఉండి, తమంతట తాము ఆహారం వండుకోలేని వారికి, వీలున్న చోట ఆహారాన్ని సంస్థ సభ్యుల సహాయ సహకారాల ద్వారా అందించాలి.
6. ఒకవేళ అనుకోని పరిస్థితిలో బ్లడ్ లేదా ప్లాస్మా లేదా ఆక్సీజన్ లేదా రేమెడిసివిర్ లేదా అంబులెన్స్ లాంటివి అవసరం వస్తె, SSSSO TS covid service వాట్సాప్ గ్రూప్ లేదా ఆన్

లైన్ లో అందుబాటులో ఉన్న ప్రభుత్వ, ప్రభుత్వేతర హెల్ప్ లైన్ ల ద్వారా సమాచారాన్ని అవసరమున్న వారికి చేరవేసి, వారి అవసరములు ఆన్ లైన్ లో రిజిస్టర్ చేసి, ఫాలో అప్ చేసే సేవను ఎంపిక చేసిన అక్టివ్ సేవాదళ్ సభ్యులు తీసుకోవాలి.

7. పై అన్ని సేవలు జిల్లా అధ్యక్షుల వారు ప్రత్యక్షంగా పర్యవేక్షించాలి, జిల్లా సమన్వయ కర్తలు సేవాదళ్ సభ్యులకు ఉత్సాహ ప్రోత్సాహములు అందిస్తూ అవసరమైన చోట సరియైన సూచనలు అందించాలి. కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో, సంస్థలోని స్వామి భక్తులకు, సభ్యులకు, వారి కుటుంబ సభ్యులకు, ముఖ్యంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న వారికి, స్వామివారు ఉన్నారన్న ధైర్యాన్ని, విశ్వాసాన్ని పెంపొందింప చేయడం, వీలైనంత సహాయ సహకారాలు అందించడం ఈ సేవ యొక్క ముఖ్య లక్ష్యం.

ప్రతి జిల్లా వారికి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా, రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర సమన్వయకర్తలు, ఆక్టివిటీ ఇంచార్జీలు అన్ని రకాల సలహాలు సూచనలు అందించుటకు సదా అందుబాటులో ఉంటారని మనవి చేస్తున్నాను.

ఈ విపత్కర పరిస్థితి నుండి మానవాళి అంతటిని సురక్షితంగా బయట పడేల అనుగ్రహించి, ప్రశాంతంగా, ఆనందంగా ఉండేలా ఆశీర్వదించాలని స్వామివారిని అందరం మనస్ఫూర్తిగా ప్రార్థన చేద్దాం. సమస్త లోకాస్సుఖినో భవంతు.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావ్